సంక్షేమాన్ని ఇంటింటా తెలియజేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

• ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

నల్లచెరువు: సంక్షేమ పథకాలను గృహసారథులు ప్రతి ఇంటికీ తెలియజేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. స్థానిక గీతామందిరంలో మంగళవారం గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా దిశానిర్దేశం చేశారు. ఈ నెల 11 నుంచి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ బలోపేతానికి కష్టపడి పనిచేసిన ప్రతి వ్యక్తికీ తగిన స్థానం కల్పిస్తామన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కన్నా రెట్టింపు మెజార్టీని కదిరి నియోజకవర్గంలో వచ్చేలా కృషి చేయాలన్నారు. 2014 ఎన్నికల్లో 600 అబద్ధపు హామీలను ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో టీడీపీ నాయకులు రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్నారని గుర్తుచేశారు. జగనన్నకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్చుకోలేని చంద్రబాబు ఎల్లో మీడియాలో అసత్య కథనాలను రాయిస్తూ రాక్షసానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ఆయన్ను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మాజీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, ఎంపీపీ రమణారెడ్డి, జెడ్పీటీసీ అనిత, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచులు పంచరత్నమ్మ, శ్రీనాథ్‌రెడ్డి, యూసుఫ్, సింగిల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్లు ఆదిమూర్తి, చంద్రారెడ్డి, ఎంపీటీసీలు నరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్, అగ్రి అడ్వైజరీ బోర్డు అధ్యక్షుడు ముస్తఫా, నాయకులు బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, డాక్టర్ శంకర, బట్టీ హైదర్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టండి



కన్వీనర్లు, గృహ సారథులకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

• ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

ఓడీ చెరువు: గ్రామ సచివాలయ వలంటీర్లకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన కన్వీనర్లు, గృహసారథులదే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలకపాత్ర అని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనపై ప్రతిపక్ష టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎంలతో కలసి కుట్రలు చేస్తోందని, వారి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థను దేశమంతా కీర్తిస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని వలంటీర్లతో పాటు గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ఆపార్టీ నాయకులు దోచుకుని పంచుకున్నారని విమర్శించారు. టీడీపీ హయాంలో చంద్రబాబు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో గత మూడున్నరేళ్లగా చేపట్టిన అభివృద్ధి పనులను తెలియచేశారు. ఓడీ చెరువు మీదుగా హైవే రహదారి,గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు పనులకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మరోసారి విజయం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఫర్వీన్‌బాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి, గ్రామ సర్పంచ గోవిందు, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు మండల చైర్మన్ లక్ష్మిరెడ్డి, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎద్దుల వెంకటరంగారెడ్డి,మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాష, మండల వైఎస్సార్ సీపీ అబ్జర్వర్ చౌటకుంటపల్లి భాస్కర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు నిషార్ అహమ్మద్, సహకార సంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ విజయఢంకా మోగిద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

తాడిమర్రి: సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు.'మా నమ్మకం నువ్వే జగనన్న' అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఆయన డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలతో కలసి గ్రామ వలంటీర్లు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. తాను చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయండని అడిగే దమ్మున్న నాయకుడు జగనన్న అన్నారు. కుల, మతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎగవేసిన విషయం, జగనన్న అందిస్తున్న పథకాలను ప్రజలకు సవివరంగా వివరించాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ బీసాని లింగమ్మ, నాయకులు పాటిల్ ప్రకాష్‌రెడ్డి, వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, మేదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సల్లాపురం బాలరమణారెడ్డి, యలక శ్రీనివాసరెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, జొల్లిరెడ్డి రామన్న, బండారు పెద్దఓబిలేసు, సన్నప్పయ్య, ఆర్వేటి కాటమయ్య, రామాపురం, ఆత్మకూరు సర్పంచులు కుంటాల పుల్లయ్య, శెట్టిపల్లి వెంకట నారాయణరెడ్డి, వన్నూర్‌రెడ్డి, మారక శివారెడ్డి, గంగిరెడ్డి సరమేశ్వర్‌రెడ్డి, గద్దె పురుషోత్తంరెడ్డి, నరేష్‌చౌదరి, గద్దె రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలామృతం పంపిణీ

ఓడీ చెరువు: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, పిల్లలకు మంగళవారం బాలామృతం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలకు బాలామృతం దోహదపడుతుందన్నారు. చిన్నారులను ఎమ్మెల్యే దగ్గరకు తీసుకుని ముచ్చటించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆటపాటలతో కూడిన విద్యతో పాటు బలవర్థకమైన ఆహారం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ ఖాదర్‌వలిబాష, ప్రభాకర్ నాయుడు, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, అంగన్‌వాడీ టీచర్ జయమ్మ, బాలింతలు, చిన్నారులు, స్థానిక నాయకులు తదితరులున్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవండి

ఓడీ చెరువు: జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఒకటో గ్రామ సచివాలయ పరిధిలోని ఎస్సీ కాలనీలో మంగళవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ గజమాలతో క్రేన్ సహాయంతో ఎమ్మెల్యేను సన్మానించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రజాసంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోలప్ప, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీపీ ఫర్వీన్ బాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, కన్వీనర్ రాజునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ పథకాలు

ధర్మవరం: ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 31వ వార్డులో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నిర్వహించారు. వార్డులోని ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛను రాలేదని ఒక వృద్ధురాలు ఎమ్మెల్యేకు విన్నవించగా ఒక ఇంటికి ఒక పింఛను మాత్రమే వస్తుందని, ఇద్దరికి రాదని ఎమ్మెల్యే వివరించారు. జగనన్న కాలనీల్లో ప్లాటు వచ్చినా బిల్లులు రాలేదని విన్నవించగా, హౌసింగ్ ఏఈ బాలాజీతో మాట్లాడి లబ్ధిదారులందరికీ త్వరలోనే పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. మట్టి రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని, రహదారి నిర్మించాలని కాలనీవాసులు ఎమ్మెల్యేకు విన్నవించారు. కమిషనర్ మల్లికార్జునతో మాట్లాడి రహదారిని త్వరలో నిర్మించేలా చర్యలు చేపడతామని తెలిపారు. కాలువలు శుభ్రం చేయలేదని ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా, కార్మికులు తక్కువగా ఉన్నారని కమిషనర్ తెలపడంతో 40 మందిని కాంట్రాక్ట్ పద్ధతిన తీసుకుని సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ తోపుదుర్తి వెంకట్రాముడు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆధార్ అప్‌డేట్ చేసుకోండి



ఆధార్ అప్‌డేట్‌ను పరిశీలిస్తున్న డీవీఈఓ

ధర్మవరం: ఆధార్ అప్‌డేట్ చేసుకుంటే ఇంటర్ విద్యార్థులకు మరింత ప్రయోజనమని డీవీఈఓ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ఆధార్ అప్‌డేట్‌ను పరిశీలించారు. వేలిముద్రలు, పేర్లు, చిరునామాను సరిచేసుకునే అవకాశం ఉందని విద్యార్థులకు సూచించారు. ఆధార్ సెంటర్ల వద్ద విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల వద్దకే వచ్చి ఆధార్ కార్డును అప్‌డేట్ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సిమెంటు పంపిణీ

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలంలోని హౌసింగ్ లబ్ధిదారులకు మంగళవారం సిమెంటు బస్తాలు అందజేశారు. వెంగళమ్మ చెరువు, వీరాంజనేయపల్లి, చెర్లోపల్లి, కంబాలపర్తి తదితర గ్రామాల లబ్ధిదారులకు హౌసింగ్ ఏఈ గౌస్‌మహమ్మద్ రసీదులు ఇచ్చి మామిళ్లకుంట క్రాస్ గోడౌన్ నుంచి సిమెంటు పంపిణీ చేశారు. డీసీసీబీ జిల్లా డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ నరసారెడ్డి, నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులు సిమెంటు తీసుకెళ్లారు. సుమారు 48 మందికి సిమెంటు బస్తాలు అందజేశారు.

స్కిల్ హబ్ ప్రారంభం

కదిరి అర్బన్: స్థానిక ఎస్‌టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, కళాశాల ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి అబ్దుల్‌ఖయ్యూమ్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 10 నుంచి జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. 6304795090, 6303131963 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

బుక్కపట్నంలోని డిగ్రీ కళాశాలలో..

పుట్టపర్తి: బుక్కపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి అబ్దుల్ ఖయ్యూమ్, జాబ్స్ కో ఆర్డినేటర్ ఆంజినేయులు పేర్కొన్నారు. ఫిబ్రవరి నుంచి జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, అకౌంట్ ఎగ్జిక్యూటివ్ కోర్సులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఆపై చదువులు చదివి ఆసక్తి కలిగిన వారు కళాశాలలో సంప్రదించాలన్నారు. ఇతర వివరాల కోసం 9640899337 నంబరుకు కాల్ చేయాలన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మయ్య ఉన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి

చెన్నేకొత్తపల్లి: అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎంపీపీ మజ్జిగ అంజలి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశ భవనంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. విద్య, వైద్య, వ్యవసాయ, వెలుగు, ఐసీడీఎస్, హౌసింగ్ పశుసంవర్థక తదితర శాఖల అధికారులు, తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. మూడు నెలలకోసారి నిర్వహించనున్న సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు. ఎంపీడీఓ అశోక్‌నాయక్, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, వైస్ ఎంపీపీ గాయత్రి, నరసింహా రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, ఏఓ ఉదయ్‌కుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

గడువులోగా సర్వే పూర్తి చేయండి



సాగు భూములను పరిశీలిస్తున్న ఆర్డీఓ రాఘవేంద్ర

ఎన్‌పీకుంట: గ్రామ సర్వేయర్లకు నిర్దేశించిన గడువులోగా అర్హులైన రైతుల సాగుభూముల సర్వేను పూర్తి చేయాలని ఆర్డీఓ రాఘవేంద్ర సూచించారు. మంగళవారం మండలంలోని మరికొమ్మదిన్నె, ధనియానిచెరువు, పెడబల్లి రెవెన్యూ గ్రామాలలో చేపట్టిన సర్వే పనులను తహసీల్దార్ రవినాయక్ తో కలిసి ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూపంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులై ఉండి ప్రభుత్వ భూములలో పంటలు సాగుచేసుకునే రైతులకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రభుత్వం పట్టా మంజూరు చేయనుందని తెలిపారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సర్వేకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి, సూచనలు చేశారు. గడువులోగా సర్వే పూర్తి చేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. భూపంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 2,700 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 568 మంది అర్హులైన సాగురైతులను గుర్తించి, 917 ఎకరాలలో సర్వే పూర్తీ చేశారని తహసీల్దార్ వివరించారు. క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి త్వరలో తుది నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు, ఈఆర్‌ఏలు, గ్రామసర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

తాడిమర్రి: పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్మలాజ్యోతి వార్డెన్ నాగరాజును ఆదేశించారు. స్థానిక బీసీ బాలుర హాస్టల్‌ను మంగళవారం రాత్రి ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. పరిశుభ్రత లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, గదులు, మరుగుదొడ్ల పరిశుభ్రత లోపిస్తే విద్యార్థులకు రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆమె విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసి భోజనం, వసతుల గురించి విచారించారు. భోజనం రుచిగా, శుచిగా ఉండేలా చూడాలని వార్డెన్‌కు సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వంద శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యధిక మార్కులు సాధించేలా కృషి చేయాలన్నారు. హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీమకు బీజేపీ ద్రోహం

పుట్టపర్తి టౌన్: రాయలసీమకు బీజేపీ అన్ని విధాలా ద్రోహం చేసిందని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సీపీ) జిల్లా కార్యదర్శి నాగన్న విమర్శించారు. మంగళవారం పుట్టపర్తి ఆర్‌సీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ – కర్నాటక ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ రాయలసీమ రైతాంగానికి తీరని ద్రోహం చేయడానికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకొందన్నారు. రెండేళ్లుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండి చాలా వరకు నీరు సముద్రం పాలైందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలసి కేంద్ర ప్రభుత్వ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌సీపీ మహిళా కార్యదర్శి అంజినమ్మ, కార్యదర్శి రాజమ్మ, నాయకులు సుగుణమ్మ, అరుణ్‌కుమార్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

స్టేషనరీ సరఫరాకు దరఖాస్తుల ఆహ్వానం

పుట్టపర్తి అర్బన్: జిల్లాలోని 7 ఐసీడీఎస్ ప్రాజెక్టులు, ఐసీడీఎస్ జిల్లా కార్యాలయం, రెండు బాలసదన్‌లకు కావాల్సిన స్టేషనరీ సరఫరా చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 16 సాయంత్రం 5 గంటలలోపు పుట్టపర్తి ప్రశాంతి గ్రామంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు. 17 ఉదయం 10.30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో టెండర్ బాక్సు తెరుస్తారని వివరించారు.

11 కేవీ ఫీడర్ ఏర్పాటు

పుట్టపర్తి: బుక్కపట్నం మండలంలోని మారాల విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి కృష్ణాపురం గ్రామానికి కొత్తగా 11 కేవీ ఫీడర్‌ను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి మంగళవారం ఫీడర్ ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామస్తులకు ఇకపై విద్యుత్ కొరత ఉండదని, నాణ్యమైన విద్యుత్ సరఫరా కావడానికి వీలుగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఏఈలు హుస్సేన్, నరేంద్రరెడ్డి, లక్ష్మీనారాయణ, ఏఈఈ నారాయణ స్వామి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఎస్‌డీజీ సర్వే

తలుపుల: ఎస్‌డీజీ (సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్) సర్వే పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ రామానాయక్ సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని లక్కసముద్రం, కుర్లి, ఉడమలకుర్తి సచివాలయాలను ఎంపీడీఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్‌ల వారీగా ఏఏ పనులు ఎవరు చేయాలి, ఎలా ఎన్‌రోల్ చేయాలి అనే విషయాలను వివరించారు. ఆన్‌లైన్ చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వలంటీర్లు సైతం ఆయా క్లస్టర్‌కు సంబంధిత అధికారులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఆర్థిక సాయం అందజేత

కొత్తచెరువు: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన మల్లెల శ్రీరాములును ఉమ్మడి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు దళవాయి వెంకటనారాయణ మంగళవారం పరామర్శించారు. రూ.40 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు సిమెంటు పోలన్న, పెద్దమారెప్ప, ప్రధాన కార్యదర్శి జరిపిటి క్రిష్ణమూర్తి, నాయకులు గోగుల చక్రపాణి, కుంచపు పెద్దన్న, ఆలుకుంట్ల శీనప్ప, తదితరులు పాల్గొన్నారు.

నేడు బత్తలపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

బత్తలపల్లి: బత్తలపల్లిలో బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పర్యటించనున్నట్లు ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఎంపీడీఓ సాయిమనోహర్ తెలిపారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రెండు విడతలు పూర్తి చేశారని, తాజాగా మూడో విడతలో ప్రతి గడపకూ వెళ్లి సమస్యలు తెలుసుకుంటారన్నారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనం, ఐకేపీ వెలుగు ఆధ్వర్యంలో చేయూత మహిళా మార్ట్‌ను ప్రారంభిస్తారన్నారు. సంచార పశు వైద్యశాల ప్రారంభ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల మండల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.


'నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి'

కదిరి అర్బన్: ఫీజు కట్టాలని కదిరి పట్టణానికి చెందిన భవ్య అనే విద్యార్థినిపై ఒత్తిడి తీసుకొచ్చి ఆత్మహత్యకు పాల్పడేలా చేసిన నారాయణ విద్యాసంస్థను వెంటనే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబ్జాన్ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కదిరి పట్టణానికి చెందిన భవ్య అనే ఇంటర్ ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థిని కేవలం రూ. 2,820 కట్టలేదని నారాయణ పాఠశాల నిర్వాహకులు ఒత్తిడి తీసుకువచ్చారని తెలిపారు. కదిరి పట్టణంలో కూడా చాలా పాఠశాలలు హాల్‌టికెట్ల పేరుతో విద్యార్థులను ఫీజు కట్టాలని వేధిస్తున్నాయని పేర్కొన్నారు. అలాంటి కళాశాలలపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేడు గృహసారథులకు శిక్షణ

అమడగూరు: మండలంలోని చౌడేశ్వరీ కల్యాణమండపంలో బుధవారం 3 గంటలకు గృహసారథుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరుకానున్నారు.

సమావేశాలకు అధికారులు రాకుంటే ఎలా?



మాట్లాడుతున్న ఎంపీపీ గాయత్రి

కొత్తచెరువు: ముఖ్య శాఖల అధికారులే రాకపోతే పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను ఎవరికి విన్నవించాలని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాయత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ పంచాయతీల్లో వలంటీర్లు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేశాపురం సమీప పంట పొలాల వద్ద రైతులు విద్యుత్ కంచె వేయడంతో పందులు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని ఆ పంచాయతీ ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చారు. అనంతరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గంగాదేవి, ఎంపీడీఓ సిద్దారెడ్డి, డీటీ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గంగరాజు, సర్పంచ్‌లు రాధ, అలివేలమ్మ, నరేంద్ర రెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

జగన్‌తోనే గ్రామాల అభివృద్ధి



సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

• ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

రామగిరి: పేదల సంక్షేమమే తమ లక్ష్యమని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెద్దకొండాపురం పంచాయతీలోని రెడ్డివారిపల్లి, పెద్దకొండాపురం, చిన్నకొండాపురం, మక్కినవారిపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీనవర్గాలతోపాటు పార్టీలకతీతంగా అన్నివర్గాలకు సమన్యాయం చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ రైతు భరోసాతోపాటు జగనన్న అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, పింఛన్‌తోపాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

పరిటాల కుటుంబంతో అభివృద్ధి శూన్యం..

పేరూరుడ్యాంకు హంద్రీనీవా నీరు తీసుకొచ్చామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చెరువులకు నీరందించామన్నారు. ముత్యాలమ్మ ఆలయం కొన్నేళ్లుగా పరిటాల కుటుంబం ఆధీనంలో ఉండగా, దేవదాయశాఖ పరిధిలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. త్వరలోనే రామగిరి బంగారు గనులు తెరవడంతోపాటు, తోపుదుర్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో డెయిరీ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 25 ఏళ్లుగా పరిటాల కుటుంబ సభ్యులే మంత్రులు, ఎమ్మెల్యేలుగా కొనసాగినా ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. అప్పట్లో వర్షాలులేక, పంటలు పండక చాలా మంది రైతులు, ప్రజలు కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు వలస వెళ్లేవారన్నారు. ప్రస్తుతం వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయన్నారు. అనంతరం స్థానిక పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణస్వామి, ఎంపీడీఓ ఆజాద్, వీపీపీ కర్రెన్న, జెడ్పీటీసీ నాగార్జున, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్, సర్పంచులు రామ్మూర్తి, మీనుగ నాగరాజు, సిద్ధన్న, రాజేష్, నరేంద్ర, చెన్నకేశవరెడ్డి, ఎస్ఐలు జనార్దన్‌నాయుడు, శ్రీధర్, నాయకులు వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నరసింహారెడ్డి, రామ్మోహన్, జనార్దన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

పుట్టపర్తి అర్బన్: పదో తరగతి పరీక్షల్లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడానికి అవసరమైన అన్ని సబ్జెక్టుల స్టడీ మెటీరియల్‌ను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పంపిణీ చేశారు. మంగళవారం పుట్టపర్తి మండలం జగరాజుపల్లికి చెందిన సీనియర్ పార్టీ నాయకుడు చింతా రమణారెడ్డి సొంత ఖర్చుతో జగరాజుపల్లి ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల, మోడల్‌స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న సుమారు 140 మంది విద్యార్థులకు మెటీరియల్ ఉచితంగా అందజేశారు. తమ పిల్లలు సైతం మోడల్‌స్కూల్‌లో చదివి ఎంబీబీఎస్ చదువుతున్నారన్నారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు. పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు రమణారెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో అగ్రిబోర్డు అడ్వయిజరీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ధర్మవరం డివిజన్
9912220727, 9912220726, 9010593486